క్లుప్తంగా

నేడు సంత వేలం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంత నిర్వహణకు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులు, మేకలకు రూ.50వేలు, తైబజార్‌కు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, ఎక్సైజ్ ఆఫీస్ నల్లగొండ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కె.దశరథ తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా దంతూరి వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మేడబోయిన శివానంద్, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి నర్సింహగౌడ్, డైరెక్టర్లుగా ఎరుకల సత్యనారాయణ, దొంకెన సత్తయ్య, కురుమిండ్ల బాలయ్య, అన్నెపు కిష్టయ్య, దొంకెన నర్సింహ, దంతూరి ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సభ్యులు డొంకెన ప్రభాకర్‌గౌడ్, ఎరుకలి బాల్‌నర్సింహ, నకిరెకంటి పెద్దబాలయ్య, నకిరెకంటి బాలయ్యగౌడ్, అన్నెపు రాములు, గంగదేవి కిష్టయ్య, దంతూరి బాలయ్య గౌడ్, మెరుగు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

భువనగిరి రూరల్ : పట్టణంలోని సహృదయ అనాథాశ్రమంలో శుక్రవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెజగం వీరనర్సింగరావు, చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమానికి 25స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, 16బల్బులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ జిలిగం లక్ష్మయ్య, ట్రెజరర్ సోమ బెనారస్, మాజీ అధ్యక్షులు పోకల సోమన్న, ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

బొమ్మలరామారం : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. బీబీనగర్ ఎయిమ్స్ వైద్యశాల రూరల్ హెల్త్ ట్రెనింగ్ సెంటర్‌గా స్థానిక పీహెచ్‌సీని ఎంపిక చేసుకున్న వైద్య సేవలను విస్తరించడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో భారతమ్మ, నర్సమ్మ,పోచమ్మ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం) : ఈనెల 10న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్‌కోడ్‌లను అమలు చేస్తానని చెప్పి ఇంత వరకు చేయలేదన్నారు. నరేంద్రమోదీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కిష్టయ్య, శ్రీను, సుక్క రామచంద్రు, లక్ష్మయ్య, నరసింహ, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మోత్కూరు : మోత్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఉపాధ్యాయులు బందారపు దుర్గాప్రసాద్, జి.మంజుల, గాదరి వెంకటేశ్వర్లు, మర్రి లత, పుట్ట సైదులు, పోరెడ్డి అచ్చిరెడ్డి, ఎండీ నిజాం, గుమ్మడెల్లి వెంకన్న, ఎండీ.ఫరూక్ ఉన్నారు. ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ గుజ్జ సోమనర్సయ్య, ఉపాధ్యాయులు అరవిందరాయుడు, రామ్‌ప్రసాద్, అంజయ్య, వెంకటయ్య, వెంకటాచారి, శ్రీనివాస్, రాంరెడ్డి, లింగయ్య, ఉప్పలయ్య, జయశ్రీ, కవిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఎంపీటీసీలకు..

వలిగొండ : పదవి విరమణ పొందిన మండలంలోని పహిల్వాన్‌పురం, టేకుల సోమారం ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్‌ను శుక్రవారం టేకులసోమారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పనుమటి మమత నరేందర్ రెడ్డి, చేగూరి జంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : పదవి విరమణ పొందిన మండల పరిధిలోని అనాజీపురం ఎంపీటీసీ గునుంగుంట్ల కల్పన శ్రీనివాస్‌ను శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, రెడ్డినాయక్ తండా మాజీ సర్పంచ్ కునుసోతు మంజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రావు.. పనులు సాగవు

- చిన్నరావులపల్లి హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు
- బిల్లుల రాక స్లాబ్ దశలో నిలిచిన పనులు
- పాత భవనంలోనే కొనసాగుతున్న వైద్య సేవలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు, వైద్యులు



స్లాబ్ దశలో నిలిచిన చిన్నరావులపల్లిలోని హెల్త్ సబ్ సెంటర్ భవనం

బీబీనగర్: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో భాగంగా గత ప్రభుత్వం మండలంలోని చిన్నరావులపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అయితే బిల్లులు సకాలంలో రాకపోవడంతో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.

శిథిలావస్థలో హెల్త్ సబ్ సెంటర్

మండలంలోని చిన్నరావులపల్లిలోని గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం చిన్నరావులపల్లి, రామునిగుండ్ల తండా భట్టుగూడెం గ్రామ పంచాయతీలకు అనుసంధానంగా ఉంటుంది. అయితే చిన్నరావులపల్లి గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ శిథిలావస్థకు చేరింది. దీంతో నూతన భవనాన్ని నిర్మించేందుకు గత ప్రభుత్వం రూ.20లక్షల నిధులు మంజూరు చేయగా గతేడాది ఆగస్టులో అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే ఈ భవన నిర్మాణ పనులు స్లాబ్ దశలోనే నిలిచిపోయాయి. బిల్లులు సకాలంలో రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. కాంట్రాక్టర్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తేనే పనులు ముందుకు సాగనున్నాయి.

అరకొర వసతులతోనే..

గ్రామంలో ప్రస్తుతం ఉన్న హెల్త్ సబ్ సెంటర్‌లోనే వైద్య సేవలు కొనసాగుతున్నాయి. అరకొర వసతులు.. ఇరుకు గదుల్లో వైద్యసేవలు అందుతుండడంతో ఇటు రోగులు, అటు వైద్య సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త భవనం నిర్మాణం పూర్తి చేస్తే ఇబ్బందులు తొలగుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను సకాలంలో మంజూరు చేయించి భవనం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

బిల్లులు మంజూరు చేయాలి



గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. కానీ సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ స్లాబ్ దశలోనే పనులు చేసి వదిలేశాడు. భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశాం. అధికారులు చర్యలు తీసుకొని పెండింగ్ బిల్లులు మంజూరు చేయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

– గోరకంటి బాలచందర్, చిన్నరావులపల్లి.

మోత్కూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మందుల సామేల్



డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మోత్కూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని ఎస్‌బీఐ సమీపంలో మెయిన్ రోడ్డు వెంట రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న స్టామ్ వాటర్ డ్రెయిన్ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ నిర్మాణం చేయడంతో ప్రజలకు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారన్నారు. పట్టణంలో మెయిన్ రోడ్డు విస్తరణ కోసం రూ.10 కోట్లు మంత్రి వెంకట్‌రెడ్డి ద్వారా మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రతి వార్డుకు రూ.40 లక్షల చొప్పున నిధులు కేటాయించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మినర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహరి, ఏఈ సురేష్, సోమిరెడ్డి, లక్ష్మినర్సింహ రెడ్డి, అవి ఉమల్లు, రామచంద్రు గౌడ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయించాలని కోరుతూ శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్.సత్యం గౌడ్, సంతోష్, సాయిరాం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ బి.విజయ్‌కుమార్, ఆదినర్సింహ, డైరెక్టర్ పి.రాజు, విక్రమ్, లెక్చరర్లు యాకయ్య, నవీన్, ఇస్తారి పాల్గొన్నారు.

కాలేయ మార్పిడికి సహకరించాలని ..

తన కాలేయం మార్పిడి కోసం సహకరించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎడ్ల కృష్ణవేణి శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కు విన్నవించుకుంది. తనకు కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు ధృవీకరించారని, తన మేనత్త లివర్ దానం చేయడానికి సిద్ధంగా ఉందని, నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం సహకరించాలని బాధితురాలు ఎమ్మెల్యేను వేడుకుంది.

బీజేపీ, బీజేవైఎం నాయకుల అరెస్ట్



ఆలేరురూరల్ : అరెస్టయిన బీజేవైఎం నాయకులు

భువనగిరి క్రైమ్ : నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి చేసేందుకు ప్రయత్నించిన పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని సొంత పూచికత్తపై విడుదల చేసినట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బల్‌రాం, మాయ దశరథ, సంతోష్, చీరిక సురేష్‌రెడ్డి, నరేందర్, దిందు బాస్కర్, దయ్యాల కుమారస్వామి, నాగు వినోద్, సదానందం, కందడి శ్రీధర్ ఉన్నారు.

వలిగొండ : నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడికి వెళ్లకుండా పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశా రు. అరెస్టయిన వారిలో సుదర్శన్, అశోక్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్తున్న బీజేవైఎం నాయకులను మండల కేంద్రంలో పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, మహేష్, సూర్యప్రకాష్, సాయికుమార్, మధు తదితరులు ఉన్నారు.

ఆలేరురూరల్ : నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో శంకర్, మధు భోగ శివ, తేరాల శంకర్, నందగణేష్, రాజు, నరేందర్, రమణ, కిషన్ ఉన్నారు.

గుండాల : నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడికి తరలి వెళ్లకుండా శుక్రవారం మండలానికి చెందిన పలువురు బీజేవైఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం రాజు, వివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో బస్సులు నడపాలని విద్యార్థుల రాస్తారోకో



రాజాపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజాపేట : మండలంలోని కొండ్రెడ్డిచెర్వు, పుట్టగూడెంతండా నుంచి మండల కేంద్రానికి సకాలంలో బస్సులు నడపాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థుల రాస్తారోకో నిర్వహించారు. నిత్యం కొండ్రెడ్డిచెర్వు బస్సు 5గంటలకు రావాల్సి ఉండగా రాత్రి 7–30 దాటినా రావడంలేదని దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని, పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారని విద్యార్థులు వాపోయారు. రాస్తారోకోకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్ లు మద్దతు తెలిపారు. అనంతరం డీఎంతో పోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. బస్సులు సకాలంలో వచ్చేవిధంగా చూస్తామని డీఎం హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

నివాస గృహాలు, దుకాణాలు కూల్చకుండా చూడాలని వినతి



చౌటుప్పల్ : ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రోడ్డు విస్తరణ బాధితులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డు విస్తరణలో నివాస గృహాలు, దుకాణాలను కూల్చకుండా చూడాలని కోరుతూ పలువురు బాధితులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డును 66ఫీట్లుగా విస్తరిస్తే ఇళ్ల ఆనవాళ్లు కోల్పోవాల్సి ఉంటుందన్నారు. తానే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేసి ఎవరికీ అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో మొగుదల రమేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, డాకోజీ లక్ష్మీనారాయణ, చింతల తిరుమల్ రెడ్డి, గంగాపురం శ్రీనివాస్, దాడి సురేందర్‌రెడ్డి, బొబ్బిళ్ల ధనేష్‌కుమార్, శ్రీరాములు, మామిడి రాములు,యాట ప్రవీణ్, పాశం వెంకయ్య, రేష్మ, డాకోజి అజయ్, పాండాల కిరణ్ రాజపేట అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

భువనగిరి : బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని సామాజిక కార్యకర్త వెల్లంకి పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సమ్మద్ చౌరస్తా సమీపంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుల పిల్లలు 10 మంది ని స్థానిక బ్రాహ్మణవాడ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించారు. కార్యక్రమంలో భాను, ప్రభ, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు : మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన దురుసోజు రవీందర్‌చారి భార్య రాజేశ్వరి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంది. సూర్యాపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స ఆమెను శుక్రవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరామర్శించారు.

నగదు బహుమతి అందజేత

భువనగిరి : పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాధురి, పవన్‌కుమార్‌లకు శుక్రవారం గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు శ్రీనాథ్‌రెడ్డి, శ్రీశైలం, జయేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పారిశుద్ధ్య కార్మికులు, నీటి సరఫరా విభాగం సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్‌లు శుక్రవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీరాములు, రాజేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

రామన్నపేట : దొడ్డి కొమురయ్యను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర నాయకుడు అవిశెట్టి శంకరయ్య అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కక్కిరేణి గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పెంటయ్య, వెంకటేశం, యాదయ్య, నాగేష్, సైదులు, శివకుమార్, దేశపాక రవి, గంటెపాక శ్రీకృష్ణ, రాజమల్లు, సాయి, నరేష్, శివ పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని మునిపంపుల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మునిపంపులలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న మాజీసర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి వీరేందర్‌రెడ్డిలను శుక్రవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచైర్‌పర్సన్ గోపగోని మహేశ్వరి, ఉపాధ్యాయులు కంచి రవికుమార్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ, క్రమశిక్షణకు కరాటే దోహదం

భువనగిరి :ఆత్మరక్షణ, క్రమశిక్షణకు కరాటే దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని అర్బన్ కాలనీలో స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో సంతోష్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు చేపట్టిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి అనిల్‌కుమార్,పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, యా కుబ్, కోచ్ శివ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



బీబీనగర్ : అరెస్టయిన బీఆర్ఎస్‌వీ నాయకులు



రాజాపేట : పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి క్రైమ్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లకుండా శుక్రవారం పలువురు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసుల ముందుస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ బీఆర్ఎస్‌వి నాయకులను అరెస్టు చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అరెస్టు అయినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, బీఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు కంకల మహేష్ ఉన్నారు.

అడ్డగూడూరు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్ర అనిల్ అన్నారు. శుక్రవారం టీజీపీఎస్సీ కార్యాలయం ఎదుట తలపెట్టిన శాంతియుత నిరుద్యోగుల మార్చ్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్ర అనిల్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్‌ను మండల పోలీసులు ముందస్తుగా అరెస్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బుర్ర అనిల్ మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు.

మోటకొండూర్:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయ ముట్టడికి వెళ్లకుండా బీఆర్ఎస్ యువజన నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బీస కృష్ణంరాజు గౌడ్, ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో చేపట్టిన టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో అట్ల రంజిత్‌రెడ్డి ఉన్నారు. అనంతరం పోలీసులు సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

బీబీనగర్: నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన టీజీపీఎస్సీ కార్యాలయ ముట్టడికి తరలి వెళ్లకుండా గురువారం బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు అరెస్టయిన వారిలో బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహమ్మద్ మున్నా, నాయకులు కంకల మహేష్, ఎర్ర్రుల అరవింద్ పాల్గొన్నారు.

రాజాపేట : టీజీపీఎస్సీ ముట్టడికి తరలి వెళ్లకుండా బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్‌ను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు స్టేషన్‌లో సంతోష్ గౌడ్ కలసి సంఘీభావం తెలిపారు. అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు భాస్కర్ గౌడ్, తిరుమలేష్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, శ్రీనివాస్, నవీన్, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్:టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి విద్యార్థి జేఏసీ నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు యాదగిరిగుట్ట మండలంలోని బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్‌వీ మండల ఉపాధ్యక్షులు మోటె శేఖర్, పలువురు బీఆర్ఎస్‌వీ నాయకులు ఉన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ అరెస్ట్

వలిగొండ : మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్‌ను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్టను విద్యార్థి సంఘం నాయకులు సుద్దాల సాయికుమార్, ఎర్ర కిరణ్, దేవేందర్ ఖండించారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారంగా తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు పిలుపునిస్తే అక్రమంగా అరెస్ట్ చేయడం పిరికితనమన్నారు. ప్రజాస్వామ్య హక్కులపై గొప్పలు చెప్పే కాంగ్రెస్ నాయకులు నిర్బంధాలు, ఇనుప కంచెలకు తెరలేపారని ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన వచ్చే వరకు ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల చట్టం –2016 ను అమలు చేయాలని, వికలాంగుల శాఖకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎస్ కె షబ్బీర్, అనంతుల ఎల్లారెడ్డి ఎర్ర వీరన్న, బర్రె శంకర్, జిల్లా అయిలయ్య, మచ్చ ఉపేందర్, రమేష్, ధనుంజయ,లాలయ్య, కరుణాకర్,ఇప్పల రమేష్, వెంకటరమణ, యూనిస్ పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

చౌటుప్పల్ : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపేందర్, భూపాల్‌రెడ్డి, శివయ్య, శంకర్, యాదమ్మ, నర్సిరెడ్డి, నిర్మల, మల్లారెడ్డి, మహేష్, కృష్ణమూర్తి, శేఖర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



భువనగిరి : మొక్కలు నాటుతున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

భువనగిరి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు కోక్కలకొండ అరుణ అన్నారు. శుక్రవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గో గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, కార్యదర్శి డాక్టర్ చావా అసలేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ, సీడబ్ల్యూసీ చైర్మన్ బందారు జయశ్రీ, లావణ్య, కల్పన, వెంకమ్మ, సభ్యులు స్వాతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గో్‌గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కొక్కలకొండ అరుణ, జయశ్రీ చావా అక్షేష, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, లావణ్య, కల్పన, వెంకమ్మ, స్వాతి, భాగ్య పలువురు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



చుట్టుకాముడు ఆడుతున్న మహిళలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి గ్రామంలో వర్షాలు కురువాలని మహిళ లు శుక్రవారం చుట్టుకాముడు ఆడారు. వాన దేవు డా..కరుణించవయ్యా..అంటూ పాటలు పా డారు. అనంతరం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

నూతన లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

యాదగిరిగుట్ట రూరల్: నూతన లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి పంజాల మురళి డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని బాహుపేట గ్రామంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెయింటింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. సింగరేణి గనుల వేలాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీమగాని అశోక్, బాలసిద్దులు, పంజాల వెంకటేష్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, దుర్గాప్రసాద్, సాయికుమార్, నర్సింహులు, రాజు, పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

రాజాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు రాణి అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, మహిళా నాయకులు కాలె రమ్య, రేగొండ విజయలక్ష్మి, రంగ రేణుక, పబ్బోజు స్వప్న, దీప్తి, మౌనిక, తిరుమల, బండి సిద్దులు, బూర్గు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పోరుబాట'

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టి పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. వీధుల్లో ప ర్యటించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మోటె ఎల్లయ్య, రాగాల రాజేశ్వర్, తోటకూరి నాగరాజు, మధు, రంగ నారాయణ, మల్లయ్య, మాదుగుల ఎల్లయ్య, అంజయ్య, బుచ్చాల కొండల్ పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వాటర్ ట్యాంక్ పూర్తయి మూడేళ్ల వుతున్న నేటికీ ప్రారంభించలేదన్నారు. కాలనీ వాసులు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజలు ఇబ్బందులు ప డుతున్నారన్నారు. కా ర్యక్రమంలో సీపీఎం నాయకులు ఎల్లయ్య , వనం రాజు, శివ, రాహుల్ , లక్ష్మయ్య, అప్పల రాములు , జయమ్మ పాల్గొన్నారు.